590) సారంగ

ప॥ ఒక్కడే దైవం బున్నతు డితడు । తక్కిన తలపులు తప్పు దెరువులు ॥

చ॥ పురుషులకెల్లా బురుషోత్తముడు । సురేంద్రాదులకు సురేంద్రుడు ।
హరునికి నజునికి నవ్వలి మూరితి । హరి యితడే పరమాత్ముడు ॥

చ॥ వేదాంతంబుల వేద్యుడీతడు । ఆదికి నాదియు నన నితడే ।

***************************************************************************



***************************************************************************

మేదిని నరులకు మేది నీశ్వరుడు । యేదెస జూచిన నీశ్వరు డితడే ॥

చ॥ యెక్కువలకెల్ల నెక్కువ యీతడు । మక్కువ మరునికి మరుడితడు ।
యిక్కడ శ్రీవేంకటేశుడై మిగుల । పక్కన నిదివో ప్రత్యక్షమితడు ॥